www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు


తెలుగు దిన పత్రిక

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!

మీకు జర్నలిజంపై ఆసక్తి ఉందా.. అయితే ఆ అవకాశాన్ని మీకు మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహన ఉంటే చాలు. సమాజహితమే లక్ష్యంగా వేసే తొలిఅడుగే ఈ తొలిఅడుగు దినపత్రిక ముఖ్య ఉద్దేశం, ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతు, అవినీతిపై సమర శంఖాన్ని పూరిస్తున్న తొలిఅడుగు దినపత్రికలో పనిచేయుటకు ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మెదక్, హైదరబాద్ జిల్లాలు, నియోజకవర్గాలలో పనిచేయుటకు ఇన్‌చార్జిలు మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

సంప్రదించవలసిన నెం.
944 0884 331

హైదరాబాద్, అమరావతి | సంపుటి : 02 | సంచిక : 10 | సోమవారం | 05 - 05 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 08 | వెల: 04



# వదిలిపెట్టం...

## ప్రజాభీష్టమే నెరవేరుతుంది

**ఢిల్లీ/తొలిఅడుగు :** ఆదివారంనాడిక్కడ జరిగిన సంస్కృతి జాగరణ్ మహోత్సవ్‌లో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్కింగ్ స్టయిల్, దృఢ సంకల్పం అందరికీ తెలిసిందనేనని, మోదీ నాయకత్వంలో ప్రజలు ఏదైతే కోరుకుంటున్నారో అది జరిగి తీరుతుందని అన్నారు.భారత్‌పై దాడికి తెగించిన వారికి గట్టి సమాధానం ఇచ్చే బాధ్యత దేశ రక్షణ శాఖ మంత్రిగా తనకుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈనెల 22న తేదీన జమ్మూకశ్మీర్‌లో 26 మంది టూరిస్టులను ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా మట్టుబెట్టిన నేపథ్యంలో రక్షణ శాఖ మంత్రి తాజా వ్యాఖ్యలు చేశారు. ఆదివారంనాడిక్కడ జరిగిన సంస్కృతి జాగరణ్ మహోత్సవ్‌లో ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్కింగ్ స్టయిల్, దృఢ సంకల్పం అందరికీ తెలిసిందనేనని, మోదీ నాయకత్వంలో ప్రజలు ఏదైతే కోరుకుంటున్నారో అది జరిగి తీరుతుందని పరోక్షంగా పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతిచర్యలను ప్రస్తావిస్తూ అన్నారు. ఒక దేశంగా మన సాహస జవాన్లు ఇండియాను భౌతికంగా కాపాడుతుండే, మన రుషులు, జ్ఞానులు ఆధ్యాత్మిక రూపంలో భారత్‌ను పరిరక్షిస్తున్నాను. ఒకవైపు మన వీర సైనికులు రణభూమిలో పోరాడుతుండే, మన రుషులు జీవన్‌భూమిపై పోరు సాగిస్తున్నారు. రక్షణ శాఖ మంత్రిగా దేశ సరిహద్దులతో పాటు మన సైనికులను కాపాడుకునే బాధ్యత నామీద ఉంది. దేశంపై దాడికి తెగించిన వారికి గట్టి బదులివ్వడం నా బాధ్యత'' అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. భారతదేశం శక్తి సాయుధ బలగాలతో పాటు దేశ సంస్కృతి, ఆధ్యాత్మికతతో ముడిపడి ఉందని చెప్పారు.

## ఉగ్రవాదాన్ని భూస్థాపితం చేయాలి..

తిరుపతి తొలిఅడుగు : టెర్రరిజాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని.. నక్సలిజం అంతంపై పెట్టిన దృష్టిలో పదో శాతం టెర్రరిజంపై పెట్టాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. చనిపోయిన మృతులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నామన్నారు. ఉగ్రవాదాన్ని భూస్థాపితం చేయాలని, టెర్రరిజంపై వ్యతిరేకంగా ఉన్న వారిని ఐక్యం చేయాలని సూచించారు.


2లో

## భూభారతిలో.. ఫీజు మినహాయింపు ఉన్నట్లా? లేనట్లా?

హైదరాబాద్ / తొలిఅడుగు : భూభారతి దరఖాస్తులకు ఫీజు మినహాయింపు ఉన్నట్లా? లేనట్లా? అనే గందరగోళం నెలకొంది. ప్రయోగాత్మకంగా ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్న నాలుగు మండలాల్లో వచ్చిన దరఖాస్తులను జూన్ **2**లోగా పరిష్కరించాల్సి ఉండగా.. ఫీజు విషయంలో ఎటూ తేలక.. పలు చోట్ల డాక్యుమెంట్లు అప్‌లోడ్ అవ్వడం లేదని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి. గత నెల **17**న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ అంశంపై స్పష్టతనిచ్చారు. ఎలాంటి సేవారుసుం లేకుండానే.. ఉచితంగా సమస్యలను పరిష్కరిస్తామని ప్రకటించారు. అయితే.. పైలట్ ప్రాజెక్టు మండలాల్లో కొన్నిచోట్ల ఫీజు చెల్లించకుండా దరఖాస్తుల అప్‌లోడ్‌కు వీలు కుదరడం లేదని రెవెన్యూ యంత్రాంగం చెప్పడం గమనార్హం..! ఫీజు మినహాయింపుపై అధికారికంగా ఉత్తర్వులు వచ్చాకే.. ఈ సమస్యకు పరిష్కారముంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.




## అకాల వర్షం.. అపార నష్టం..

### ఆ జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ

అమరావతి/తొలిఅడుగు : ఏపీలోని పలు జిల్లాలను అకాల వర్షాలు ముంచెత్తాయి. అలాగే పిడుగుపాటు కారణంగా కొందరు మృత్యువాతపడ్డారు. మరోవైపు చేతికొచ్చిన పంట దెబ్బతినడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాల నేపథ్యంలో ఏపీలో పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. అదేవిధంగా రాగల 2-3 గంటల్లో ప్రకాశం, కృష్ణా, బాపట్ల, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. అలాగే గంటకు 60-85 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. మరోవైపు విపత్తు నిర్వహణ శాఖ ఎండీ రోనంకి కూర్మనాథ్‌తో హోం మంత్రి అనిత ఫోన్‌లో మాట్లాడి, తాజా పరిస్థితిపై ఆరాతీశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు.


3లో

## తుపాకులు వీడి..పోలీసులకు లొంగిపోండి

### బండి సంజయ్ స్ట్రాంగ్ వార్నింగ్

కరీంనగర్ / తొలిఅడుగు: మావోయిస్టులపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. నక్సలైట్ల చేతిలో తుపాకులు ఉన్నాయని చెప్పారు. నిషేధిత సంస్థలతో తాము చర్చలు జరపమని స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌లు పోటీ పడి మరి నక్సలైట్లను సపోర్ట్ చేస్తున్నారని చెప్పారు. పోలీసులను, రిపోర్టర్లను చంపితే.. సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌లు ఎందుకు మాట్లాడలేదని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇవాళ (ఆదివారం)కరీంగనర్‌లోని బీజేపీ కార్యాలయంలో


2లో

## ఇదీ మెగాస్టార్ క్రేజ్ అంటే..

### 1990లో 6రూ. టికెట్ రూ. 210..

ఇక్కడ చిరు క్రేజ్ ఏంటో బయటపెట్టే విషయం ఒకటి జరిగింది. ఆ రోజుల్లో సినిమా టికెట్ ఆరు రూపాయల యాభై పైసలు. కానీ, సినిమా క్రేజ్‌ను క్యాష్ చేసుకోవటానికి బ్లాక్ మార్కెట్ దొంగలు రంగంలోకి దిగారు. తెలుగు వెండి తెరపై మెగాస్టార్ చిరంజీవి సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు. తెలుగు చిత్రపరిశ్రమలో చాలా విషయాల్లో ఆయనే ట్రెండ్ సెట్టర్‌గా నిలిచారు. ఆపద్బాంధవుడు సినిమాకు కోటి రూపాయల రెమ్యూనరేషన్ తీసుకుని బిగ్గర్ దన్ ది బచ్చన్ అనిపించుకున్నారు. దేశంలో ఆ టైంలో అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకున్న హీరోగా చరిత్ర సృష్టించారు. ఇక, డ్యాన్సులో ఆయనకు ఆయనే సాటి అనిపించుకున్నారు. ప్రపంచ రికార్డు సైతం క్రియేట్ చేశారు. అలాంటి మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో బిగ్గెస్ట్ బ్లాక్ బాస్టర్ ' జగదేక వీరుడు అతిలోక సుందరి'



2లో

## మిస్ వరల్డ్ పోటీలపై

### మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు

ములుగు/ తొలిఅడుగు : మిస్ వరల్డ్ పోటీలకు అందాల తారలు రామప్పకు రాబోతున్నారని మంత్రి సీతక్క తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తమ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పోటీలు నిర్వహిస్తుందని మంత్రి సీతక్క వెల్లడించారు. ములుగు జిల్లాకు పర్యాటకంగా ఎంతో ప్రాధాన్యత ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అందుకే ఇక్కడ మోడల్ బస్టాండ్ నిర్మిస్తున్నామని అన్నారు. నిధులు ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మంత్రి సీతక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


2లో

## మానవత్వం చాటుకున్న హరీష్ రావు

సంగారెడ్డి / తొలిఅడుగు : సంగారెడ్డి జిల్లా పెద్దాపూర్ సమీపంలో ముంబై నేషనల్ హైవేపై లారీ బోల్తాపడడంతో రెండు కార్లు ధ్వంసం అయ్యాయి. ఇదే సమయంలో జహీరాబాద్ పర్యటనకు వెళ్తున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆ ప్రమాదాన్ని చూసి చలించి పోయారు. వెంటనే కారు దిగి ప్రమాద ఘటన వద్దకు చేరుకొని, స్థానికులు, వెంట ఉన్న సిబ్బంది, నాయకుల సహాయంతో బాధితులను కారు నుండి వెలికి తీశారు.స్వయంగా తన వాహనంలో క్షతగాత్రులను ఎక్కించి, చికిత్స నిమిత్తం దగ్గర్లోని ఆస్పత్రికి పంపించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో మాట్లాడి ప్రమాద పరిస్థితులను వివరించారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.



## తుపాకులు వీడి..పోలీసులకు లొంగిపోండి
# బండి సంజయ్ స్ట్రాంగ్ వార్నింగ్

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ పార్టీనే నక్షలైట్లను నిషేధించిందని బండి సంజయ్ గుర్తుచేశారు. కాంగ్రెస్ కుల గణనకు, కేంద్రం కుల గుణనకు అసలు పోలికే లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ చేసిన సర్వే అంతా తప్పుల తడక అని విమర్శించారు. పహాల్గాం సమస్యను శాంతి భద్రతల కోణంలో చూడాలని అన్నారు. హిందూ ముస్లిం కోణంలో అసలు చూడొద్దని బండి సంజయ్ కుమార్ తెలిపారు. కాగా.. కేంద్రప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ మధ్యలో ఉన్న కర్రెగుట్టల్లో ఎన్‌కౌంటర్లు చేస్తోంది. ఈ చర్యలను సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం శాంతి సామరస్య పూర్వకంగా చర్చలు జరపాలని రేవంత్‌రెడ్డి, కేసీఆర్ కోరారు. ఈ మేరకు శాంతికమిటీతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చలు జరిపారు. అలాగే మాజీ మంత్రి జానారెడ్డితో సమావేశం అయి శాంతి చర్చల గురించి చర్చించారు. కేంద్ర కాంగ్రెస్ నేతలతో మాట్లాడి ఓ నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ క్రమంలోనే కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.



# మిస్ వరల్డ్ పోటీలపై
## మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

మంత్రి ప్రభాకర్, తాను అసెంబ్లీలో ఒకే బెంచ్‌లో కూర్చొంటామని అన్నారు. ఇవాళ(ఆదివారం)ములుగు జిల్లాలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ పర్యటించారు. గట్టమ్మ ఆలయం నుంచి భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. రూ.5.11 కోట్లతో నిర్మిస్తున్న మోడల్ బస్టాండ్ నిర్మాణానికి మంత్రులు భూమి పూజ చేశారు. అంతకుముందు గట్టమ్మ ఆలయంలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ పూజలు చేశారు.

తెలంగాణ దేశానికే రోల్ మోడల్: మంత్రి పొన్నం ప్రభాకర్రె




లంగాణ దేశానికే రోల్ మోడల్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తాము చేసింది కులగణనే అని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు చేయడం తగదని అన్నారు. తాము చేసిన కులగణనను చూసి ఓర్వలేక కిషన్ రెడ్డి మాట్లాడుతున్నారని విమర్శించారు. గ్రామగ్రామాన రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆరు నెలల్లో ములుగు బస్టాండ్ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

తమ ప్రభుత్వంలో కొత్తగూడెం అన్నిరంగాల్లో అభివృద్ధి: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



భద్రాద్రి కొత్తగూడెం: తమ ప్రభుత్వంలో కొత్తగూడెం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇవాళ(ఆదివారం) కొత్తగూడెంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు, ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ , నేషనల్ హైవేల అనుసంధానం, రైల్వే కనెక్టివిటీ సహా అన్ని శాశ్వత అభివృద్ధి పనులతో కొత్తగూడెంకు మహర్దశ వస్తుందని చెప్పారు. ఆదర్శ రాజకీయ విలువలతో దివంగత మాజీ ఎమ్మెల్యే చేకూరి కాశయ్య జీవించారని కొనియాడారు. నేటి తరానికి రాజకీయ సేవ కుటుంబ వ్యవస్థ ఎలా ఉండాలో నేర్పారని అన్నారు. కొత్తగూడెం చరిత్రలో నిలిచేలా చేకూరి కాశయ్య కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం గర్వ కారణంగా ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.



# ఉగ్రవాదాన్ని భూస్థాపితం చేయాలి..

మొదటి పేజి తరువాయి

తిరుపతి: నగరంలోని బాలాజీ కాలనీలోని అంబేద్కర్ భవన్ (లో ఆదివారం లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం అఖిలపక్షం పార్టీల సమావేశం జరిగింది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ, యుద్ధానికి కాలుదువ్వుతున్న పాకిస్థాన్ కు గుణపాఠం తప్పదు అనే అంశంపై ఈ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నక్సలిజం వ్యవస్థలో మార్పు కోసం ఏర్పడిందని, సిద్ధాంత పరమైందని, అంతే కానీ వారు దేశానికి శత్రువులు కాదని అన్నారు. టెర్రరిస్టులకు సిద్ధాంతం ఉండదని, అరాచకం సృష్టించడమే టెర్రరిజమని అన్నారు.

టెర్రరిజాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలి...

టెర్రరిజాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని.. నక్సలిజం అంతంపై పెట్టిన దృష్టిలో పదో శాతం టెర్రరిజంపై పెట్టాలని నారాయణ అన్నారు. చనిపోయిన మృతులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నామన్నారు. ఉగ్రవాదాన్ని భూస్థాపితం చేయాలని, టెర్రరిజంపై వ్యతిరేకంగా ఉన్న వారిని ఐక్యం చేయాలని సూచించారు. టెర్రరిజం అంతంపై కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్న వారితో కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. టెర్రరిజంపై పోరు పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టడం సరి కాదన్నారు. నీళ్లను ఆపడం తగదన్నారు. కత్తికి కత్తి, పన్నుకు పన్ను అనేది కరెక్ట్ కాదని సవాలపై పేలాలను ఏరుకోవడం మంచిది కాదని నారాయణ అభిప్రాయం వ్యక్తం చేశారు. అమరావతి పనులను శుక్రవారం పునఃప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక హోదా ఊసెత్తకుండా, రాజధాని అభివృద్ధికి ప్రత్యేక గ్రాంట్లు విడుదల చేయకుండా, ఉత్తుత్తి హామీలు ప్రకటించి వెళ్లారని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ మండిపడ్డారు. తిరుపతిలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. పదేళ్ల కిందట రాజధాని నిర్మాణానికి వేసిన పునాది రాయిని మోదీ గుర్తు చేసుకోక పోవడం అన్యాయమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చేత ప్రత్యేక హోదా, అవసరమైన నిధులు, అభివృద్ధి పనుల మంజూరుపై ప్రకటనలు చేయించడంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విఫలమయ్యారని విమర్శించారు.

రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు నుంచి అప్పుగా తీసుకునే రూ.15,000 కోట్లలో 10 శాతానికి మాత్రమే కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొంటుందని, మిగిలిన మొత్తానికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాల్సి రావడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రయోజనాలతో సంబంధం లేకుండా ప్రధాని పర్యటన ఒక షోగా ముగిసిందన్నారు. రాష్ట్రంలో పాలకులు మారారు తప్ప అవినీతి విధానాల్లో ఏమాత్రం తేడా లేదని నారాయణ ఆరోపించారు.




## ఘనంగా పాలమూరు ఎంపీ శ్రీమతి డీకే అరుణమ్మ జన్మదిన వేడుకలు



తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ :షాద్‌నగర్ పట్టణంలో బీజేపీ అధికార ప్రతినిధి వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో బీజేపీ జాతీయ నాయకురాలు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ షాద్‌నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందె బాబయ్య హాజరై, కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"డీకే అరుణ తెలంగాణలో మహిళా నాయకత్వానికి ప్రతీక. నిబద్ధత, దీక్ష, ప్రజల పట్ల ప్రేమతో ఆమె చేస్తున్న రాజకీయ ప్రస్థానం ప్రతి బీజేపీ కార్యకర్తకు ప్రేరణ. మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభివృద్ధిలో ఆమె పాత్ర అనన్య సమానం. ప్రజా సమస్యలపై ఆమె గళమెత్తిన తీరు దేశ స్థాయిలో గుర్తింపు పొందింది. ఈ రోజు ఆమె పుట్టినరోజు సందర్భంగా మనం ఎంతో గర్వంగా, ఆనందంగా ఈ వేడుక జరుపుకుంటున్నాం." అని అన్నారు.ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ, రిషి, హరి భూషణ్, కురుమయ్య, ప్రశాంత్, నర్సింలు, సురేష్, రఘు గౌడ్, కాశోజు శివ, ఎల్లయ్య, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు...

# ఇదీ మెగాస్టార్ క్రేజ్ అంటే..
# 1990లో 6రూ. టికెట్ రూ. 210..




కే రాఘవేంద్ర రావు దర్శకత్వం వహించిన ఈ సినిమా 1990 మే 9న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమా విడుదల సమయంలోనే రాష్ట్రంలో తుఫాను మొదలైంది. ఆ తుఫాను కారణంగా రాష్ట్రం అల్లాడిపోతోంది. అయినప్పటికి ' జగదేక వీరుడు అతిలోక సుందరి' చిత్ర విజయం సాధించింది. జనాలు వానల్ని లెక్క చేయకుండా సినిమా హాళ్లకు వెళ్లారు. ఇక్కడ చిరు క్రేజ్ ఏంటో బయటపెట్టే విషయం ఒకటి జరిగింది. ఆ రోజుల్లో సినిమా టికెట్ ఆరు రూపాయల యాభై పైసలు. కానీ, సినిమా క్రేజ్‌ను క్యాష్ చేసుకోవటానికి బ్లాక్ మార్కెట్ దొంగలు రంగంలోకి దిగారు. విజయవాడలో మొదటి రోజు మ్యాట్నీ షో టికెట్లు సాధారణ ధర కంటే 30 రెట్లు ఎక్కువకు అమ్మారు. టికెట్ ఆరు రూపాయలు అయితే.. ఏకంగా 210 రూపాయలకు బ్లాకులో అమ్మారు. అంత ఎక్కువగా ఉన్నా చాలా మంది చిరుకోసం టికెట్ కొని సినిమా చూశారంట. ఈ విషయాన్ని అప్పటి న్యూస్ పేపర్లలో కూడా వేశారు. ఈ సినిమా మే 9వ తేదీన మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు రాష్ట్రాల్లోని పలు థియేటర్లలో 2డీ, 3డీలలో విడుదల కానుంది. మరి, రీరిలీజ్‌లో మెగాస్టార్ సూపర్ హిట్ సినిమా ' జగదేక వీరుడు, అతిలోక సుందరి' ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందో చూడాలి.

## ఎమ్మెల్యే సత్యం ను ఘనంగా సన్మానించిన యూవజన కాంగ్రెస్ నాయకులు

తొలిఅడుగు, హుజురాబాద్, మే 04 :జమ్మికుంట పట్టణానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తొలిసారి రావడం తో హుజురాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు శాలువా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిన్నాల శ్రీకాంత్, హుజురాబాద్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్, యూత్ కాంగ్రెస్ నాయకులు, రంజిత్, సాయి , సుమన్ పాల్గొనడం జరిగింది .



## చలివేంద్రం ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ :రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ గంజ్ లో కాంగ్రెస్ పార్టీ 20వ వార్డు నేత మన్నే జానకి రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ,చలివేంద్రం ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని గుంజ్ కు నిత్యం వచ్చే వందలాది ప్రజల దహార్తిని తీర్చేలా చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వం, జ్యుమద్ ఖాన్,కొమ్ము కృష్ణ, నర్సింహులు,ప్రదీప్ మరోటీయ,భరత్ లోహటి, వాసు,మనీష్, తదితరులు పాల్గొన్నారు..



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# అకాల వర్షం.. అపార నష్టం..

## ఆ జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ

మొదటి పేజీ తరువాయి

కాకినాడ పరిధిలో..

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గాల్లో కల్లాల్లోని ధాన్యం తడిసిపోయింది. పట్లలపై నిల్వ చేరిన వర్షపు నీటిని రైతులు తోడుకుంటున్నారు. ప్రభుత్వం వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతులను ఆదుకోవాలని కాట్రావులపల్లి రైతులు ఆందోళనకు దిగారు.

ఉమ్మడి నెల్లూరు జిల్లాలో..

ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని నాయుడుపేట, ఓజిలి మండలాల్లో పిడుగుపాటుకు ఇద్దరు మృతి చెందారు. ఓజిలి మండలం గొల్లపాలెం వద్ద పిడుగుపాటుకు కార్తీక్ అనే బాలుడు మృతి చెందాడు. అలాగే వద్ది గుంటకండ్రిక వద్ద ఆనాల భాస్కర్ (50) పిడుగుపాటు కారణంగా మృతి చెందాడు.

మండవల్లి మండలంలో..

ఏలూరు జిల్లా మండవల్లి మండలం దయ్యం పాడు గ్రామంలో పిడుగుపాటు కారణంగా సైదు గిరిబాబు (33)మృతి చెందారు. గిరిబాబు తన రొయ్యల చేపల చెరువుపై మేతల కడుతుండగా సడన్‌గా ఉరుము, మెరుపులతో వర్షం కురిసింది. ఈ క్రమంలో భారీ శబ్ధంతో పిడుగు పడడడంతో గిరిబాబు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. అలాగే ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామంలో ఈదురు గాలుల దాటికి ఇంటిపై భారీ వృక్షం కూలింది. ఈ ఘటనలో ఇంట్లో పడుకుని ఉన్న బాలుడు మృతి చెందాడు.

మోస్తరు నుంచి భారీ వర్షాలు..

అల్లూరి సీతారామరాజు, విజయనగరం, అనకాపల్లి తదితర ప్రాంతాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అలాగే పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షం కురుస్తుందని చెప్పారు. విశాఖ, కాకినాడ, కోనసీమ పరిసర జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. హోర్డింగ్స్, చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ సూచిస్తున్నారు.

అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం..

రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. విపత్తు నిర్వహణ శాఖ ఎండీ రోనంకి కూర్మనాథ్‌తో హోం మంత్రి అనిత ఫోన్‌లో మాట్లాడి, తాజా పరిస్థితిపై ఆరాతీశారు. వివిధ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. సహాయక చర్యలు అందించేందుకు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా చూడాలని మంత్రి అనిత ఆదేశించారు.



# మహిళల ఆత్మగౌరవాన్ని భంగపరిచే అందాల పోటీలను రద్దు చేయాలి

## ఐద్వ మహిళా సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు ఇర్రి అహల్య

తొలిఅడుగు, జనగామ, మే 04 :జనగామ: ఆరు గ్యారంటీలకు దిక్కు లేదు గాని అందాల పోటీలకు కోట్ల రూపాయల. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జనగామ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా అంబేద్కర్ స్టార్చ్ ముందు అందాల పోటీలను రద్దు చేయాలని ఆదివారం నిరసన కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య మాట్లాడారు ఈనెల మే ఏడవ తేదీన జరగనున్న 72వ ప్రపంచ సుందరి పోటీలను రద్దు చేయాలన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రపంచ సుందరి పోటీలకు హైదరాబాదు నగరము వేదిక కానుందని గొప్పగా చెబుతున్నారన్నారు ఈ అందాల పోటీల వల్ల అందాల పోటీల వల్ల తెలంగాణకు ఏం తెస్తున్నారో చెప్పాలన్నారు ప్రజలకు తెలంగాణ మహిళలకు ఎంత మాత్రం ఉపయోగపడని ఈ అందాల పోటీలను కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు దిక్కులేదు గాని అందాల పోటీలకు డబ్బులు ఎక్కడివన్నాడు ఎక్కడి నుంచి తెస్తున్నారన్నారు ప్రజలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయమంటే మాత్రం గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి అప్పులు మా నెత్తిపై రుద్దిందన్నారు అప్పుల వడ్డీలు కట్టలేకపోతున్నామని ఆర్థిక ఇబ్బందులు ఉన్నావని చెప్తున్నాడు కొత్త ఆసరా పెన్షన్ ఇస్తామని గత ప్రభుత్వం కంటే పెంచుతామని చెప్పి కొత్త పెన్షన్లు ఇవ్వలేదు పెన్షన్ డబ్బులు పెంచలేదన్నారు ప్రతి కుటుంబంలో మహిళకు 2500 ఇస్తామని చెప్పి నేటికీ ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు అందాల పోటీలు కాదు ఆసరా పింఛన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు ఎవరి ప్రయోజనాల కోసం ఈ అందాల పోటీలు నిర్వహిస్తున్నారు అన్నారు ఎవడో నిర్ణయించిన కొలతలతో స్త్రీల అవయవాలను కొలతలు వేసి అంగాంగ ప్రదర్శనలతో అర్ధ నగ్న అర్ధనగ్న సౌందర్యాన్ని ప్రదర్శించడం స్త్రీల శరీరాలను ఆత్మాభిమానాన్ని భంగపరచడం సిగ్గుమాలిన చర్య అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందాల పోటీలు అంటే అర్థం చెప్పగలరా అన్నారు ప్రధానమంత్రి మోడీ మాట్లాడితే హిందూ ధర్మ పరిరక్షణ అని గొప్పగా చెబుతూ భారతదేశ మహిళలు సాంప్రదాయాలకు ఆచారాలకు కట్టు బాట్లకు మహిళలు కట్టుబడి ఉండాలని నిండుగా బట్టలు కట్టుకోవాలి సూక్తులు చెబుతూ భారతదేశంలో అందాల పోటీలకు వేదికగా హైదరాబాదు నగరంలో అందాల పోటీలకు వచ్చే విదేశీ యువతుల అందాల ఆరబోతను చూసి తెలంగాణ మహిళలని ప్రజలను తరించమని చెప్తున్నారా అని అన్నారు కార్పొరేట్ల కంపెనీల సౌందర్య ఉత్పత్తిదారుల ప్రయోజనాల కోసం ప్రపంచ సుందరి పోటీలు నిర్వహిస్తున్నారన్నారు చేతనైతే మహిళల్లో ఉన్న శక్తి సామర్థ్యాన్ని ప్రతిభను కలలను ప్రదర్శించే వెలికి తీసే వేదికలు ఏర్పాటు చేసి పోటీలు నిర్వహించాలన్నారు కానీ మహిళల ఆత్మగౌరవాన్ని అభిమానాన్ని భంగపరిచే రద్దు చేయాలన్నారు మహిళలు ప్రజాస్వామ్య వాదులు ప్రజలు ప్రతిఘటించాలన్నారు ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి మోకు భవాని పట్టణ కార్యదర్శి పందిళ్ళ కళ్యాణి పట్టణ కమిటీ సభ్యులు కొండ వరలక్ష్మి చింతల శ్రీలత బాలమణి దూసరి నాగమణి సంపత్ విజయ పరమేస్వరి లక్ష్మి మనమ్మ పాల్గొన్నారు.




# మూడవ టౌన్ పరిధిలో తనిఖీలు చేసిన ఎస్సై

* నంబర్ ప్లేట్ లేని వాహనాలు స్టేషన్ కు తరలింపు ...
* పోకిరి ల నుంచి కాపాడాలని ఎస్సై కు కాలనీవాసుల ఫిర్యాదు

తొలి అడుగు నిజామాబాద్ ప్రతినిధి:నిజామాబాద్ నగరంలోని మూడో టౌన్ పరిధిలో పలు ప్రాంతాలను ఎస్ఐ హరిబాబు తనిఖీ చేశారు. ఆదివారం సాయంత్రం టౌన్ పరిధిలో గల



సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించారు.కొందరు యువకులు నంబర్ ప్లేట్ లేని వాహనాలతో తిరగడంతో వారి వివరాలు తెలుసుకొని వాహనాలను స్టేషన్ కు తరలించారు. హమాల్ వాడి డి వద్ద గల కల్లుబట్టి ప్రాంతంలో కొందరు పోకిరిలు న్యూసెన్స్ చేస్తున్నారని స్థానికులు ఎస్సై దృష్టికి తీసుకువచ్చారు. అదే ప్రాంతంలో రైల్వే స్టేషన్ రెండవ గేట్ ప్రాంతంలో అర్ధరాత్రులు కొందరు యువకులు మద్యం సేవిస్తున్నారని, స్టేషన్ నుంచి బయటకు వచ్చే ప్రయాణికుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఫిర్యాదు చేశారు. స్థానికులు పోకిరిలను వారించిన తిరగబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సీసాలను రోడ్డుపై పగలగొడుతున్నారని అన్నారు. పక్కనే కల్లుబట్టి ఉండడంతో కొందరు రైల్వే స్టేషన్ ఖాళీ స్థలంలో సేవిస్తున్నారని అన్నారు. రాత్రి 7 గంటల తర్వాత స్థానిక మహిళలు అటువైపు వెళ్ళాలంటే భయపడుతున్నారన్నారు. పెట్రోలింగ్ ను నిర్వహించి పోకిరిలోపై చర్యలు తీసుకోవాలని స్థానికులు ఎస్సైను కోరారు. అయితే గతంలో ఎస్సైలు తనిఖీలు నిర్వహించకపోవడం వల్లే పోకిరి లు రెచ్చిపోయారని ప్రస్తుతం ఎస్ఐ హరిబాబు పోకిరిల అడ్డాలను గుర్తించి తనిఖీలు చేపట్టడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇకనుంచి ప్రతిరోజు 3వ టౌన్ పరిధిలో పోకిరిలో అడ్డాల వద్ద పెట్రోలింగ్ చేస్తామని ఎస్సై తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలను ఉపేక్షించేది లేదని ఎంతటి వారినైనా చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీలో అపరిచిత వ్యక్తులు తిరిగితే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.



# గుండాల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

# వాలీబాల్ క్రీడలు పోటీలు

## మే నెల 8,9 న ప్రారంభం

**తొలిఅడుగు న్యూస్, మే 04 గుండాల:- గుండాల, ఆళ్లపల్లి, కొమరారం పి. యస్. పరిధిలోని గ్రామాల యువత కు తెలియజేయునది ఏమనగా, యువతను ఆటలలో ఉత్సాహం పరిచే భాగంలో ఈ నెల 8,9 వ తారీఖులలో వాలీబాల్ క్రీడలు గుండాల పోలీస్ ఆధ్వర్యంలో గుండాలలో నిర్వహించబడును. గ్రామీణ యువత ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.**

**మొదటి బహుమతి :15000**

**రెండవ బహుమతి :10000**

**మూడవ బహుమతి :6000.**

**ఆసక్తి ఉన్న యువకులు**

**ఈ క్రింది నంబర్ల కు సంప్రదించగలరు.**

**9908524590**

**9491692527**

**8897613054**

**గుండాల పి. యస్.**



# పేదల ఆకలి తీర్చిన మురళీకృష్ణ యాదవ్ వీరాభిమాని

తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ :బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళి కృష్ణ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన వీరాభిమాని షైక్ హనీఫ్ పెద్దపల్లి ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు, చిన్నారులకు ఆహారం ప్యాకెట్లను అందజేసి తన అభిమానాన్ని చాటారు. జె. పి దర్గాకు చెందిన షైక్ హనీఫ్ సుమారు 300 మందికి సరిపోయే విధంగా చేపల కూరతో ఆహారాన్ని అందించారు. సామాన్య ప్రజల పట్ల, పేద ప్రజల సమస్యల పట్ల మురళీ అన్న స్పందించే తీరు నాకు ఎంతగానో నచ్చిందని, ఆయన వ్యవహార శైలి ఆదర్శనీయమని ఈ సందర్భంగా షైక్ హనీఫ్ అన్నారు. పేదల బాగు కోసం ఆలోచించే మురళీకృష్ణ యాదవ్ అన్న రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి, పేద ప్రజలకు మరింత సేవ చేసే విధంగా అల్లా శక్తిని నివ్వాలని ఆకాంక్షించారు. షైక్ హానీఫ్ ఆహార ప్యాకెట్లను పంపిణీ చేయడం పట్ల నియోజకవర్గంలోని పలువురు నాయకులు అభినందిస్తూ, సంతోషం వ్యక్తం చేశారు..



# ఘనంగా భగీరథ మహర్షి జయంతి

తొలిఅడుగు, నిజామాబాద్ ప్రతినిధి:నిజామాబాద్, మే 04 : శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను ఆదివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ఈ వేడుకలకు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధ్యక్షత వహించగా, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి, భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఆనాడు భగీరథుడు ఘోర తపస్సు ద్వారా అవిశ్రాంతంగా కృషి చేసి ఆకాశ గంగను ఆకాశం నుండి భూమికి తెచ్చాడని పురాణ ఇతిహాసాలలో పేర్కొనబడిందని అన్నారు. ఏదైనా కష్టమైన కార్యం సాధించాలంటే మహర్షి భగీరథుడి కృషిని ప్రస్తావిస్తూ, ఆ స్ఫూర్తితో ముందుకు సాగాల్సిందిగా ఇప్పటికీ పెద్దలు సూచిస్తారని గుర్తు చేశారు. మహనీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో సమాజ హితానికి పాటుపడేందుకు వీలుగా ప్రభుత్వం మహనీయుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా మహనీయుల ఆలోచనా విధానాలతో నేడు మనమంతా ముందుకు సాగితే సమాజం సత్వర అభివృద్ధి సాధించేందుకు, రుగ్మతలు దూరం అయ్యేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారిణి స్రవంతి, సహాయ అధికారి నర్సయ్య, బీసీ సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# చదువుల తల్లికి ఘనసత్కారం

తొలిఅడుగు, జనగామ, మే 04 :తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల వెలువరించిన పదో తరగతి ఫలితాలలో నెల్లుట్ల గ్రామానికి చెందిన నర్సింగ రమేష్ - రజిత పెద్ద కుమార్తె*నర్సింగ.రిషిత (మోడల్ స్కూల్) 566/600 మార్కులు సాధించి లింగాల ఘనపూర్ మండలం లో ప్రథమ స్థానంలో నిలవడంతోతెలంగాణ రాష్ట్రంలో ఇటీవల వెలువరించిన పదో తరగతి ఫలితాలలో నెల్లుట్ల గ్రామానికి చెందిన నర్సింగ రమేష్ - రజిత పెద్ద కుమార్తెనర్సింగ.రిషిత (మోడల్ స్కూల్) 566/600 మార్కులు సాధించి లింగాల ఘనపూర్ మండలం లో ప్రథమ స్థానంలో నిలవడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన జిల్లా నాయకులు దామెర నాగరాజు మరియు కొయ్యడ రామచంద్రం ని అభినందించి ఇంకా చదువుల విషయంలో మరింత ముందుకు వెళ్లాలని జీవితంలో అత్యున్నత స్థానాన్ని అధిరోహించి గ్రామానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని వారికి సూచించి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి (ఎలెక్టెడ్) కోండ్ర ప్రవీణ్ మాట్లాడుతూ నెల్లుట్ల గ్రామానికి చెందిన నర్సింగ రిషిత మండలంలో ప్రథమ స్థానంలో నిలవడం గొప్ప విషయం అని మరియు తను ప్రణాళిక బద్ధంగా చదవడంతో మండలంలోని టాపర్గా నిలిచి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని వారిని అభినందించారు.మరియు పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమైందని ఈ సందర్భంగా రిషిత తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి మంచిగా గైడ్ చేయడంతోనే ఇటువంటి ఉన్నతమైన ఫలితాలను సాధించగలిగారని ఈ సందర్భంగా వారికి మరియు విద్యార్థినికి శాలువాతో సత్కరించి స్వీట్లు పంచి అభినందనలు తెలియజేయడం జరిగింది.మరియుఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సాయి కృష్ణ ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాయకులు తుపాకుల వెంకటేశం , ఎర్ర శ్రీనివాస్ , నల్ల అజయ్ , దామెర నవీన్ మరియు ప్రముఖులు పాల్గొన్నారు.



# టీ ఎం ఓ ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా దాస జగదీశ్వర్

తొలిఅడుగు, గజ్వేల్, మే 04 :ములుగు.... తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా సిద్దిపేట జిల్లా ములుగు కు చెందిన దాస జగదీశ్వర్ నియమితులయ్యారు. ఆదివారం హైదరాబాద్ లో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తుల జీవన ప్రసాద్ జగదీశ్వర్ ను వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మీసేవ వ్యవస్థ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన అన్ని చర్యలను టీ ఎం ఓ ఏ ద్వారా చేపడుతామని వివరించారు. మీసేవ ఆపరేటర్లకు ప్రభుత్వ పరంగా రావాల్సిన హక్కులను కల్పించడంతోపాటు సమస్యలను పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తానని చెప్పారు. తనపై ఎంతో నమ్మకంతో వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు జీవన్ ప్రసాద్, సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## 1989-1991 బ్యాచ్ ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల అపూర్వ, ఆత్మీయ సమ్మేళనం

తొలిఅడుగు, గజ్వేల్, మే 04 :గజ్వేల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 1989-1991 ఇంటర్మీడియట్ బ్యాచ్ సుదీర్ఘంగా 35 సంవత్సరాల తర్వాత సోషల్ మీడియా వాట్సప్ గ్రూప్ ద్వారా అందరినీ ఏకం చేసి ఈ రోజు పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం గజ్వేల్ ఒక ప్రైవేట్ బాంకిట్ హాల్ లో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాటి విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు ఉదయం నుండి సాయంత్రం వరకు ఉత్సవంగా గడిపారు.ఒకే వేదికపై గురువులతో కలిసి తమ జ్ఞాపకాలను పంచుకున్నారు.మరియు కళాశాలలో బోధించిన గురువులను ఘనంగా శాలువతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గురువులు రాంచందర్ జి, నాగేశ్వరరావు, ఇంటర్మీడియట్ బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# బూత్ అధ్యక్షుల మరియు క్రియాశీలక నాయకుల సమావేశం

తొలిఅడుగు, గజ్వేల్, మే 04 : గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ పోలింగ్ బూత్ అధ్యక్షుల మరియు క్రియాశీలక నాయకుల సమావేశం బిజెపి పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది.ఈ సమావేశ ముఖ్య అతిథులుగా బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ గారు, గజ్వేల్ పట్టణ ప్రభారి మాజీ జడ్పిటిసి సింగం సత్తయ్య గారు, సీనియర్ నాయకులు యెల్లు రాంరెడ్డి గారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి శశిధర్ రెడ్డి, బిజెపి ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులు చేప్యాల వెంకట్ రెడ్డి, బిజెపి మోర్చాల జిల్లా నాయకులు పెండ్యాల శ్రీనివాస్, మార్కంట్టి ఏగొండ, ఆలేటి సుమతి పట్టణ పోలింగ్ బూత్ అధ్యక్షులు మరియు పట్టణ పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా క్రికెట్ టోర్నీ

తొలిఅడుగు, జనగామ, మే 04 :ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 4వ రోజు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా బిర్ఎస్ పార్టీ లింగాల ఘనపురం మండల అధ్యక్షులు బస్వగని శ్రీనివాస్ పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఆదివారం ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 4వ రోజు క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ లింగాల ఘనపురం మండల అధ్యక్షులు బస్వగని శ్రీనివాస్ పాల్గొని ప్రారంభించడం జరిగింది వారు పాల్గొని ఎర్త్ ఫౌండేషన్ యొక్క సేవలను కొనియాడారు అదేవిధంగా క్రీడలతో యువకులు ముందుకు సాగాలని డ్రగ్స్ మరియు బెట్టింగ్ లో పాల్గొనకూడదని పిలుపు నివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు నల్ల రాహుల్ నరేష్ ప్రవీణ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు

